జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 8 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 8



## అకాల వర్షాల నేపథ్యంలో రానున్న 3 రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి)



మూడు రోజుల పాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ అందించే సమాచారం ప్రకారం మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడ వాహనాల కోరత ఉండవద్దని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

- భాగ్యనగర్ ను మరో బంగ్లాదేశ్ గా మార్చే కుట్ర
- రేవంత్ ను జనం సీఎంగా గుర్తించడం లేదు
- ఏ సర్వేలో చూసినా కాంగ్రెస్ ది మూడో స్థానమే....
- కాంగ్రెస్ సర్కార్ కు సంక్రాంతి వరకు డెడ్ లైన్...
- ఆలోపు 6 గ్యారంటీలను అమలు చేయకుండా గ్రామాల్లో తిరగనీయం
- 25 వేల పోస్టులకే నోటిఫికేషన్లకు ఇచ్చారు...మరి 55 వేల పోస్టులు ఎట్లా భర్తీ చేసినట్లు?
- రేవంత్ సర్కార్ మూర్ఖత్వంతో నిరుద్యోగుల బతుకులు సర్వనాశనమైనయ్
- ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ పీఠం కాషాయ జెండాదే
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కు బుద్ది చెబుతాం
- 6 గ్యారంటీలపై పాదయాత్రకు సిద్ధమా?
- తెలంగాణలో జరిగే అభివృద్ధి పనులన్నింటికీ నిధులిచ్చేది కేంద్రమే
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పై నిప్పులు చెరిగిన బీజేపీ ఫైర్ బ్రాండ్





## అర్బన్ నక్సల్స్ చేతిలో..
# రేవంత్ సర్కార్ బందీ

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి)

అర్బన్ నక్సల్స్ చేతిలో రేవంత్ రెడ్డి సర్కార్ బందీగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ మాదిరిగా భాగ్యనగర్ లోనూ హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితి ఇలాగే ఉంటే భాగ్యనగర్ మరో బంగ్లాదేశ్ గా మార్చే కుట్రలకు తెరదీశారని అన్నారు. 'భాగ్యనగర్ ప్రజలారా.స్వామి వివేకానంద, బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాజ్యోతిబా పూలే, కొమరం భీం, సేవాలాల్ మహారాజ్ లా మారతారా లేక నక్సలైట్లుగా మారతారా ఆలోచించండి'' అని కోరారు. రేవంత్ రెడ్డి వాడుతున్న భాష, ఆడుతున్న అబద్దాలను చూసి తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలెవరూ ఆయనను సీఎంగా గుర్తించడం లేదన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ కూ మూడో స్థానం తథ్యమన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎగిరేది కాషాయ జెండాయేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలపై శనివారం బీజేపీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన 'బహిరంగ సభ'కు విచ్చేసిన

మిగతా 2 లో...

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

### క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను గుర్తించాలి

### ఈనెల 28 నాటికి లబ్ధిదారులు ఎంపిక పూర్తి చేయాలి

జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 07 ప్రజా జ్యోతి:



ప్రభుత్వ నిబంధన ప్రకారం క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులను గుర్తించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజిల్లా పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్లపై నిర్వహించిన అవగాహన సదస్సు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి, సత్యప్రసాద్ పాల్గొన్నారుశనివారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్లపై నిర్వహించిన సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్రప్రభుత్వం 6 గ్యారంటీలో అమలు చేస్తున్న పథకాలు అమల్లో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులను గుర్తించాలని డిసెంబర్ 28 నాటికి గుర్తించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. నవంబర్ నెలలోని డేటా ఎంట్రీ పూర్తి చేయడం జరిగిందని. అలాగే పంచాయతీ

మిగతా 8 లో...

## విద్యార్థులు చిన్ననాటి నుండే
# కష్టపడే తత్వం పెంచుకోవాలి

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 07, ప్రజా జ్యోతి:



52వ జగిత్యాల జిల్లా విద్య వైజ్ఞానిక ప్రదర్శన 2024-25, 12వ ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ 2023-24 కార్యక్రమం ముగింపు కార్యక్రమం లో పాల్గొని వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..యువతను,విద్యార్థులను ప్రోత్సహించాల్సిన భాధ్యత ఉపాధ్యాయులు,తల్లిదండ్రులది.చిన్ననాటి నుండే పిల్లల్లో శాస్త్ర సాంకేతికత లో జ్ఞాన సంపాదన తో భవిష్యత్తులో

మిగతా 2 లో...

# అర్బన్ నక్సల్స్ చేతిలో రేవంత్ సర్కార్ బందీ

(మొదటి పేజీ తరువాయి...)

బండి సంజయ్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలను తీవ్ర స్థాయిలో ఎండగట్టారన్నారు.బీజేపీ చల్లబడిందని ప్రచారం చేసేవాళ్ల చెంప చెల్లుమన్పించండి.బీఆర్ఎస్ తూట్ పాలిష్ నాయకుల లెక్క బీజేపీ కార్యకర్తలుండరనీ, బీఆర్ఎస్ కార్యకర్తలు,క్యాడర్ బయటకు రావడం లేదు. బీజేపీ కార్యకర్తలు ఫైర్ బ్రాండ్స్, ఇగ కాంగ్రెస్ సంగతి చెప్పనక్కర్లేదన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నడైనా ప్రజా సమస్యలపై పోరాడిండా అని ప్రశ్నించారు.రైతుల కోసం, మహిళల కోసం, నిరుద్యోగుల కోసం కొట్లాడిండా, వాళ్ల కోసం ఎన్నడైనా జైల్లకు పోయిండా అని అన్నారు. మహా అంటే ఓటుకు నోటు కేసు తప్ప ఆయనపై ఉన్న కేసులేంది? కానీ బీజేపీ కార్యకర్తలు ఏనాడూ కాషాయ జెండా వీడలేదు. పోరాటాలను ఆపలేదు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే తెలంగాణలో వికసించేది కమలమే. ఒక సెక్షన్ మీడియా, టీవీ ఛానళ్లు రేవంత్ రెడ్డి పక్షాన ఉన్నాయని, ఏదో సొంత డబ్బా కొంటుకున్నరు. ఏ సర్వే చూసినా కాంగ్రెస్ ది మూడవ స్థానమే అని అన్నారు.రేవంత్ రెడ్డి భాష, నడవడిక చూసి జనం నవ్వుకుంటున్నారనీ. సీఎంగా గుర్తించడం లేదనీ. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయలేధని, ఏమైనా అంటే ఫ్రీ బస్సు, ఫ్రీ గ్యాస్, ఫ్రీ కరెంట్ అని కోతలు పెట్టడం తప్ప ఆయన సాధించిందేమిటనీ ప్రశ్నించారు. ఈ వేదిక సాక్షిగా మేం అడిగే ప్రశ్నలకు మీరు సమాధానం చెప్పలేని ఇంకా 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ అమలు చేయనిది నిజమా? కాదా? వ్యవసాయ మంత్రే ఇది నిజమని ఒప్పుకున్నది వాస్తవం కాదా అని అన్నారు. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ఎగ్గొట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. తాలు, తరుగు, తేమతో పనిలేకుండా వడ్లు కొంటామని మాట తప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. బోనస్ పేరుతో రైతులను వంచించింది మీరు కాదా అని అన్నారు.మహిళలకు తులం బంగారం, స్కూటీ ఇస్తామన్నరు. కోడల్లకు రూ.2500లు, అత్తామామలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్నరు. ఎంతమందికి ఇచ్చారో చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. యూత్ డిక్లరేషన్ పేరుతో 2 లక్షల ఉద్యోగాలను



ఏడాదిలో భర్తీ చేస్తామన్నరు. రేవంత్ నోరు తెరిస్తే పచ్చి అబద్దాలాడుతున్నరన్నారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి సాక్షాత్తు 13 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం 12 వేలు మాత్రమే భర్తీ చేస్తామన్నడు. అవిగాక డీఎస్సీ పేరుతో మరో 10 వేల ఉద్యోగాలను భర్తీ చేశారు. మహా అంటే 25 వేలకు మించి ఉద్యోగాలను భర్తీ చేయని మీరు 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఎట్లా చెప్పుకుంటారని నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. ఒక్కో నిరుద్యోగికి రూ.4వేల భ్రుతి ఇస్తానన్నడు. ఏడాది కాలంగా ఒక్కో నిరుద్యోగ తమ్ముడికి రూ.48 వేల బాకీ పడ్డడన్నారు. కొత్త ఉద్యోగాల సంగతి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతున్నరని 6,500 మంది పార్ట్ టైం లెక్చరర్లను నిర్దాక్షిణ్యంగా తొలగించిన దుర్మార్గుడు. రేవంత్ మూర్ఖత్వంవల్ల నిరుద్యోగుల బతుకులు సర్వనాశనమైనయ్. కోచింగ్ తీసుకోవడానికి కూడా ముందుకు రావడం లేదు. ఇక విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం లేదు. రూ.7 వేల కోట్ల ఫీజు బకాయిలు పెట్టిండు. ప్రభుత్వ పాఠశాలల్లో చాక్ పీసులు కొనే పరిస్థితి లేదు. కనీస సౌకర్యాల్లేక మూత పడుతున్నాయన్నారు. గురుకులాల్లో పురుగుల అన్నం, ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని దుస్థితి నెలకొందన్నారు. ఉద్యోగులకు 4 డీఏ లివ్వకుండా మోసం చేసిండని 317 జీవోను సవరించకుండా ఉద్యోగులను చెట్టుకొకరు, పుట్టకొకరుగా మారారని కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీంను అమలు చేయలేదన్నారు. ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వడంలేదనీ,అన్నికులాలను వంచిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ దే.ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తానని మోసం చేసిండు. ఒక్కో తండాకు ఏటా రూ.25 లక్షలిస్తానని మాట తప్పిండు. బీసీ డిక్లరేషన్ పేరుతో ఏటా బీసీ బడ్జెట్ ను రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తానని రాహుల్ గాంధీ చేసిన ప్రకటనను కూడా అమలు చేయలేదన్నారు. మాజీ సర్పంచులను అరిగోస పెడుతున్నరు. పెండింగ్ బిల్లులివ్వకుండా రోడ్డున పడేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.మాజీసర్పంచుల బతుకులను నాశనం చేయడానికి ప్రధాన కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే అని అన్నారు.త్వరలోనే జీహెచ్ఎంసీ ఎన్నికలు రాబోతున్నయనీ ఎట్టి పరిస్థితుల్లో హైదరాబాద్ గడ్డపై కాషాయ జెండాను రెపరెపలాడించడం తథ్యం అని భాగ్యనగర్ ప్రజాలారా. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడిపై దాడిని, చాంద్రాయణగుట్ట రక్షాపురం అమ్మవారి ఆలయంపై,శంషాబాద్ లోని నవగ్రహాలపై జరిగిన దాడిని ప్రజలు మర్చిపోరనీ, పోయిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి 48 సీట్లు ఇచ్చారు. ఈసారి మేయర్ పీఠం బీజేపీదే అని కరకండిగా చెప్పారు. హైదరాబాద్ ఒవైసీ జాగీరనుకుంటున్నరా, ఒక వర్గానికి కొమ్ముకాస్తుంటే చూస్తూ ఊరుకుందామా అని ప్రజలను కోరారు. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు చేస్తున్నరనీ అట్లాగే భాగ్యనగర్ లో హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్నారనీ, రాబోయే రోజుల్లో భాగ్యనగర్ ను బంగ్లాదేశ్ గా మార్చే కుట్ర జరుగుతోందనీ ఆ కుట్రలను తిప్పికొడదామని అన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి మీకు సంక్రాంతి డెడ్ లైన్.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడిని గల్లీలో తిరగనీయం.రైతులతోసహా ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత నీదే. మోదీ తెలంగాణకు ఏం నిధులిచ్చిండని ఎదురుదాడి చేస్తున్నడు.మోదీ పైసలన్నీ మూట కట్టుకుని వచ్చి ఇస్తడా అని ప్రశ్నించారు.తెలంగాణలో జరిగే ప్రతి అభివృద్ధి పనులకు నిధులిస్తోంది కేంద్రం కాదా, గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులకు నిధులిస్తోంది నరేంద్ర మోదీ ప్రభుత్వం కాదా, మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు నిధులిస్తోంది కేంద్రం కాదా, చివరకు రేషన్ బియ్యం, వడ్ల కొనుగోలు పైసలన్నీ మోదీ ప్రభుత్వం ఇస్తోంది ఇది నిజం కాదా,అయినా ప్రధాని ఫోటో పెట్టకుండా ఇందిరమ్మ, సోనియమ్మ పేరుతో రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నడన్నారు. ఏడాదిలో పేదలందరికీ ఇండ్లు కట్టిస్తానన్నడు. ఒక్క ఇల్లు అయినా కట్టించారా ఇప్పటివరకు, నరేంద్ర మోదీ ప్రభుత్వం లక్షల ఇండ్లు మంజూరు చేస్తే ఆ నిధులను ఆనాడు బీఆర్ఎస్ సర్కార్ దారి మళ్లిస్తే,ఈనాడు ముగ్గు పోసి ఇల్లు కట్టకుండా మోసం చేస్తున్న ఘనత కాంగ్రెస్ దే అన్నారు. రాష్ట్రంలో నిర్మించే ఇండ్లకు నిధులిస్తున్నది నరేంద్రమోదీ ప్రభుత్వం అనే విషయాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయండన్నారు.అర్బన్ నక్సల్స్ చేతిలో కీలుబొమ్మగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బందీగా మారింది. మంత్రివర్గంలో మాజీ నక్సల్స్ ఉన్నరు. విద్యా కమిషన్ లో నక్సల్ భావ జాలమున్నవాళ్లను నియమించండి. రాబోయే రోజుల్లో తెలంగాణ యువతను నక్సల్స్ గా మార్చే కుట్ర చేస్తున్నారు. తెలంగాణ ప్రజాలారా స్వామి వివేకానందగా, అంబేద్కర్ గా, మహాత్మాజ్యోతిరావు పూలే, కొమరం బీం కావాలనుకుంటున్నారా, నక్సల్స్ గా మారాలనుకుంటున్నారా ఆలోచించండన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే. ఇద్దరూ కుమ్మక్కయ్యారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగితే కాంప్రమైజ్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తే అరెస్టుల్లేవు ఈ ఫార్ములా, కార్ల రేసులో స్కాం జరిగితే చర్యల్లేవు, గొర్రెల, బర్రెల స్కాం జరిగితే చర్యల్లేవు,రాష్ట్రంలో ఆర్కే పాలన కొనసాగుతోంది(రేవంత్ రెడ్డి, కేసీఆర్). ఈ రెండు కుటుంబాల మధ్య రాజకీయ, వ్యాపార లావాదేవీలు నడుస్తున్నాయన్నారు. ఆ లావాదేవీలను బయట పెట్టేందుకు మేం సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ రెండు పార్టీల కుమ్మక్కు రాజకీయాలు తెలిసే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టారన్నారు. 8 ఎంపీ సీట్లు గెలిపించారు. కాంగ్రెస్ పార్టీకి సంక్రాంతి వరకు డెడ్ లైన్. ఆ తరువాత హామీలను అమలు చేసేదాకా గ్రామాల్లో తిరగనీయం.కాంగ్రెస్ ఎన్ని హామీలను నెరవేర్చిందో బహిరంగ చర్చకు, పాదయాత్రకు సిద్దమా అని ప్రశ్నించారు. ఈ యొక్క బహిరంగ సభలో పలువురు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.





## విద్యార్థులు చిన్ననాటి నుండే కష్టపడే తత్వం పెంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్నతస్థానానికి చేరుకుంటారు...మొక్కై వంగనిది మానై వంగునా అనే సామెత అందరికీ ఒక ఉదాహరణ అని,చిన్న నాటి ఉండే ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి అని,అందరూ మూస పద్ధతిలో ఒకే విద్య కాకుండా వారి వారి నైపుణ్యం ఆధారంగా ఉన్నత విద్యను ఎంచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి ,మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మన్,డి ఈ ఓ రాము నాయక్,రాజమౌళి,రాజశేఖర్,రాజేష్,ఉపాధ్యాయ నాయకులు ఆనంద్ రావు,దేవయ్య,అమర్ నాథ్ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

*సుల్తానాబాద్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి )*





క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిడాక్టర్ అన్నప్రసన్నకుమారి మాట్లాడుతూ,క్షయ వ్యాధిలక్షణాలగురించి అవగాహన పెంచుకొవాలని అన్నారు . తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు అనగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడినచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకరసమూహము (హైరిస్క్ గలవారు ) అంటే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.క్షయ వ్యాధి సోకినవారు ప్రోటీన్ ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు, చిక్కుడు, కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చైర్మన్, కన్వీనర్ శ్రీ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ వెంకటేశ్వరరావు మరియు ఎక్స్ క్యూటివ్ మెంబర్, శ్రీ డి.వి.ఎస్ మూర్తి గారు మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకిన (37) మందికి పోషక ఆహార బాస్కెట్స్ (6) నెలలు అందించామని ఇప్పుడు కూడా సహకరిస్తామని అన్నారు. డబ్లు. హెచ్. ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని మరియు నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు మరియు అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. లు డా. రవిసింగ్, డా. బి. శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ సూపర్వైజర్లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశాలు కె.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

### తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత



*సుల్తానాబాద్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి ):*

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో డ్రైవర్ల సంఘం పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి అన్నారు. శనివారం ఆటో డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో ఆటోల బంద్ నిర్వహించి పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందించి మాట్లాడుతూ ప్రభుత్వము ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కోసం బస్సు ఫ్రీ చేయడంతో రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లు చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆత్మహత్యలు చేసుకున్న దాఖలాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఆటో, రోడ్డు టాక్సీలు కట్టాలని ఆటో డ్రైవర్ల పై ఒత్తిడి తేవడం ఇబ్బందిగా మారిందని మండలం లో దాదాపు 400 మంది డ్రైవర్లు ఆటోల పై ఆధారపడి జీవిస్తున్నారని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఆ హామీ అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో బండ సురేష్, పెగడ ఆంజనేయులు, కోటగిరి స్వామి, పల్లె శ్రీనివాస్, శనిగరపు అశోక్, సదయ్య, ఆకుల అరుణ్, లతోపాటు పెద్ద సంఖ్యలో పలువురు పాల్గొన్నారు

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### సృష్టికి కారణమైన చండీమాతను పూజించడం పూర్వజన్మ సుకృతం

### అల్ఫోర్స్ లో ఘనంగా రెండో రోజు చండీ హోమం

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి )*



విశ్వ శ్రేయస్కై, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో చండీ మాత ఆశీర్వాదంతో అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో రెండవ రోజు అమ్మవారి యొక్క పారాయణ కార్యక్రమం చాలా వైభవంగా రిత్వికుల వేద గోష మధ్య శోభయమానంగా, దేదీప్యమానంగా జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించడం జరిగిందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహింపబడుతున్నటువంటి శ్రీ శతచండీ మహాయాగం పురస్కరించుకొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి కారణమైన చండీ మాతను పూజించడం పూర్వజన్మ సుకృతమని, అమ్మవారిని ఆరాధించిన వారికి తప్పనిసరిగా విశేషమైనటువంటి ఫలాలు సిద్ధిస్తాయని పలు పురాణాల ద్వారా స్పష్టంగా తెలపబడుతుందని చెప్పారు. అమ్మవారిని కేవలం మనదేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో వివిధ నామాలతో, వివిధ రూపాలలో అమ్మవారిని కొలుస్తూ అష్టైశ్వర్యాలను పొందుతున్నారని అన్నారు.ప్రత్యేకంగా మన దేశంలో అమ్మవారిని శక్తి స్వరూపిణిగా కోలుస్తూ వారికున్నటువంటి బాధను తొలగించే విధంగా పారాయణాలు నిర్వహిస్తూ బాధల నుండి విముక్తి పొందుతున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలిపారు.ఈ క్రమంలో అమ్మవారి యొక్క శక్తితో అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఒక గొప్ప సాంప్రదాయాన్ని పాటిస్తూ అమ్మవారి నామాలను కొలుస్తూ కార్యక్రమాన్ని చాలా వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు..ఈ క్రమంలో శ్రీ శతచండి యాగంలో భాగంగా రెండో రోజు కార్యక్రమాలను చాలా వైభవోపేతంగా అమ్మవారు కృపాకటాక్షంలో సిద్ధించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు.గోపూజతో ప్రారంభమై గురువందన కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి పారాయణం మరియు చండీమాత హవనం చాలా స్పూర్తిదాయకంగా నిర్వహించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు, శ్రేయోభిలాషులు, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి యొక్క తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.అమ్మవారి విశేష కార్యక్రమాలను భాగంగా నేడు మధ్యాహ్నం 12 గంటలకు అపూర్వఘట్టమైనటువంటి మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని చాలా వేడుకగా దేదీప్యమానంగా నిర్వహించడానికి అన్ని సన్నాహాలను పూర్తి చేయడం జరిగిందని తెలుపుతూ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ విశ్వంజీ విశ్వగురు విచ్చేయుచున్నారని అనంతరం వారి అనుగ్రహ భాషణం ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి యొక్క ఆశీస్సులకు పాత్రులు కాగలరని మనవి చేశారు.

# సరస్వతి ఆలయానికి గడ్డి విరాళం



*చొప్పదండి, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి ):*

చొప్పదండి జ్ఞాన సరస్వతి ఆలయానికి కొలిమి కుంట గ్రామానికి చెందిన తోట రాకేష్ ట్రాక్టర్ లోడు గడ్డిని విరాళంగా అందజేశారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో గత సంవత్సర కాలం నుండి గోశాలను నిర్వహిస్తున్నారు. గోశాలలో గోమాతకు గడ్డి ని అందజేసి గోమాత పై ఉన్న మమకారాన్ని భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు మాట్లాడుతూ గోమాతకు గ్రాసాన్ని అందించిన కుటుంబానికి అమ్మవారి కరుణ కటాక్షాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా తోటరాకేష్ ను వారు ఆశీర్వదించారు. పలువురు దాతలు ముందుకు వచ్చి గోశాలకు గ్రా సాన్ని అందించాలని కోరుతున్నారు.

# మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గంటల రేణుక ను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలి

### వాసాల. శ్రీనివాస్ రావణ్, తెలంగాణ స్టేట్ భీమ్ ఆర్మీ చీఫ్ సెక్రటరీ

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి )*



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పై రెండు రోజుల క్రితం సోషల్ మీడియా వేదిక ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నానా బూతులు తిట్టిన మాల మహానాడు నాయకురాలు గంటల.రేణుకను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కరీంనగర్ అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్ ) లక్ష్మీనారాయణ ను కలసి తెలంగాణ స్టేట్ భీమ్ ఆర్మీ, ఎమ్మార్పీఎస్ వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వాసాల.శ్రీనివాస్ రావణ్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం సోషల్ మీడియా వేదిక ద్వారా కరీంనగర్ పట్టణానికి చెందిన మాల మహానాడు మహిళా నాయకురాలు గంటల.రేణుక మాదిగల ఆత్మగౌరవ చిహ్నమైన మందకృష్ణమాదిగను అసభ్యకర పదజాలంతో నానా బూతులు తిడుతూ మాదిగల ఆత్మగౌరవం దెబ్బతినేలా యావత్ మాదిగ జాతిని అవమానించేలా వీడియో తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం జరిగిందని.అన్నదమ్ముల కలిసి ఉండే మాల మాదిగల మధ్య చిచ్చులు పెడుతూ ఎస్సీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ తన వ్యక్తిగత ఇమేజ్ ను పెంచుకునేందుకు మందకృష్ణమాదిగ పై సోషల్ మీడియా వేదిక ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేసి కులాల మధ్య చిచ్చులు పెడుతున్న గంటల.రేణుక పై కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ చేయాలని భీమ్ ఆర్మీ, ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల నాయకులు చెంచాల.నవీన్ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు,దండు.వరలక్ష్మి సీనియర్ మహిళా నాయకురాలు,కనకం.నరసింహులు,తదితరులు జిల్లా కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# కనుల పండువగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

*కరీంనగర్ రూరల్, డిసెంబర్ 7, ప్రజాజ్యోతి,*



సుబ్రహ్మమ్య స్వామి జన్మదినం సందర్భంగా శనివారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారల కళ్యాణ వేడుకలు వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు, మంత్రోచ్చారణలు, కోలాహం మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలు జరిగాయి. స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేషహారతి, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారలకు ఓడిబియ్యం, చీరెసారెలు, కట్నకానుకలు సమర్పించారు. ఈ వేడుకల్లో ఆలయ ఫౌండర్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, రాచమల్ల ప్రసాద్, పల్లేర్ల శ్రీనివాస్ , తొడుపునూరి వేణు గోపాల్ , కార్పొరేట్ వంగళ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన బోదనపు నటరాజ్



రాయికల్,నవంబర్ 7,ప్రజాజ్యోతి

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ కు హర్యానా రాష్ట్రానికి చెందిన ఎం.బి.ఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ సతీష్ కుమార్, సినీ యాక్టర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ కుమార్ భాగ్య, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ పూనం గోయల్, సెనేట్ మెంబర్ డాక్టర్ గణగల్ల విజయ్ కుమార్ గారి చేతులమీదుగా అందజేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నటరాజ్ విద్యతో పాటు కళారంగంలో విశిష్టకృషి సల్పినందుకు ఈ డాక్టరేట్ ను అందించడం జరిగింది. చిన్నతనం నుండే పాటలంటే మక్కువతో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, గురువుల దీవెనలతో, విద్యలోనూ ఎం.ఎస్.సి.జంతు శాస్త్రం,ఎం.ఏ. తెలుగు,ఎం.ఏ.సమాజ శాస్త్రం, బి.ఇడి., ఎం.ఇడి.,ఆహారం మరియు పోషణ కోర్సులు పూర్తి చేసి ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తూ,అటు కళలోను,ఇటు కులవృత్తిలోనూ ఆరితేరాడు. నటరాజ్ కళారంగంలో జానపద గేయాలు సామాజిక చైతన్య గీతాలు,ఉద్యమ గీతాలు రాస్తూ రచయితగా,పాటలు ఆలపిస్తూ గాయకుడిగా,లఘు చిత్రాలలో నటిస్తూ నటుడిగా,కళాశాలలో ఉపన్యాసకులుగా,వృత్తి కళాకారునిగా,చిత్రకారునిగా,బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించిన నటరాజ్ కు ఈ అరుదైన గౌరవం లభించింది. డాక్టరేట్ అందుకున్న నటరాజ్ తన జీవితంలో మరెన్నో పురస్కారాలను అందుకోవాలని పలువురు కళాకారులు, గురువులు,ఉపన్యాసకులు, మేధావులు,గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూ,అభినందనలు తెలియజేశారు.

# యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ కి సన్మానం

### అభినందించిన నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్

జమ్మికుంట, డిసెంబర్07,ప్రజాజ్యోతి:



తెలంగాణ రాష్ట్రంలో రెండు నెలల క్రితం నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన గంగారపు మహేష్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కాగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ శాలువతో సత్కరించి అభినందించారు.. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వాళ్లకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది అనేదానికే ఉదాహరణ గంగారపు మహేష్ అని అన్నారు.. యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ మాట్లాడుతూ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం తో పాటు యువజన కాంగ్రెస్ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు... కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎన్ ఎస్ యు ఐ లో విద్యార్థుల సమస్యలపై గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేశానని మొన్న జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పోటీచేసి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యానని తన ఎన్నికకు సహకరించిన వొడితల ప్రణవ్,కి కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్ల పెంపు, గౌడ కులస్తుల హక్కులపై వినతి

చొప్పదండి,డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):



కరీంనగర్ కలెక్టరేట్ లో వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భూసాని వేంకటేశ్వరరావును ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా గౌడ సంఘం నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. సమగ్ర కుల గణన పై అభిప్రాయ సేకరణ లో భాగంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపు, గౌడ కులస్థుల హక్కుల పై వినతి పత్రంలో పేర్కొన్నారు. డిమాండ్లు ఈ విధంగా ఉన్నాయి: కల్లుగీత కార్పొరేషన్ ను వెంటనే ప్రకటించాలి. గౌడ కులస్తులను ఆర్థికంగా ఆదుకోవాలి. గీత కార్మికుల కోసం ప్రతి గ్రామంలో 10 ఎకరాలు కేటాయించి వనమహోత్సవం ద్వారా తాటి, ఈత చెట్లను ప్రభుత్వం అందించి వనం పెంచడానికి సహకరించాలి. తాటి ఈత నర్సరీలను ఏర్పాటు చేయాలి. మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు గత ప్రభుత్వం చేసిన 10 శాతం ఉన్న రిజర్వేషన్లను పెంచాలి. 50 సంవత్సరాలు దాటిన గీత కార్మికులకు పెన్షన్లు అందించాలి. గత కొద్ది సంవత్సరాలుగా ఆగిన పెన్షన్లు కొత్తవారికి అందించాలి. కల్లు గీత కార్మికులకు మేనిఫెస్టో లో పెట్టిన విధంగా మోపెడ్ లను అందించాలి. ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో నీరా కేఫ్ లను ఏర్పాటు చేసి గౌడ కులస్తులకు ఉపాధి అవకాశాలు పెంచాలి. గౌడ నిరుద్యోగ యువతకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ధులు మంజూరు చేయాలి. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలు ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి హరికుమార్ గౌడ్,జిల్లా గౌడ సంఘం జిల్లా కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచెర్ల అంజన్న గౌడ్, తాల్లపల్లి సంపత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర ముత్తయ్య గౌడ్,జిల్లా బిసి సంఘం అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు దూలం అంజన్న గౌడ్, మాజీ సర్పంచ్ బొమ్మ ఈశ్వర్ గౌడ్,మండల అధ్యక్షులు పురుషోత్తం సుగుణాకర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు పురుషోత్తం అశిష్ గౌడ్,తాళ్ళపల్లి మహేష్ గౌడ్, సాగర్ గౌడ్ జిల్లా గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ను కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయాలి..

### –వెలమ కుల సంఘ నాయకుల డిమాండ్..

హుజురాబాద్, డిసెంబర్ 7, ప్రజా జ్యోతి:



వెలమ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వెలమ కుల సంఘ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెలమ కుల నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనకు మాజీ సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేశారని, ఆయన సాధించిన తెలంగాణ ఫలాలను అనుభవిస్తూ వెలమ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఉన్న వెలుమ నాయకులు ముఖ్యమంత్రి పై ఒత్తిడి తీసుకు వచ్చి పార్టీ నుండి సస్పెండ్ చేసే విధంగా కృషి చేయాలని కోరారు. బేషరతుగా వెలమ కులస్తులకు క్షమాపణ చెప్పకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త వర్ధినేని రవీందర్ రావు, పుల్లూరి ప్రభాకర్ రావు, పమ్మిడి జగన్మోహన్ రావు, కళ్లెపు మోహన్ రావు, బోయినపల్లి వెంకటేశ్వరరావు, కళ్లెపు రాఘవరావు, పొన్నగంటి శ్రావణ్ రావు, మాసాడి ముత్యంరావు, మాసాడి బాపూరావు, సాగి వీరభద్రరావు, కళ్లెపు సుధాకర్ రావు, బొంత మాధవరావు, తక్కల్లపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక

### బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు


కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి)



రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుపై వివిధ సంఘాల నుంచి వచ్చిన వినతులను అన్ని కోణాల్లో పరిశీలించి ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్, రిటైర్డు ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాషాపై రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు, ప్రజల నుంచి ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా అభ్యర్థనలు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ శనివారం కరీంనగర్ వచ్చింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో కమిషన్ సెక్రటరీ బి. సైదులు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధుల నుంచి 25 విజ్ఞప్తులు స్వీకరించారు. విశ్వబ్రాహ్మణులు, కుమ్మరి శాలివాహన సంఘం, బీసీల్లో ఉన్న ముస్లిం మైనారిటీలు, రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం ఫకీర్, ముదిరాజ్, తెనుగు ముదిరాజ్, ముస్లింలలో అంతర్భాగమైన దూదేకుల సంఘం, రజక సంఘం, గౌడ సంఘం, యాదవ సంఘం, బీసీ యువజన సంఘం, కురుమ తదితర సంఘాల ప్రతినిధులు, నాయకులు కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందించారు.రాజకీయంగా వెనుకబడి ఉన్నామని, ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరారు. బీసీ ముస్లింలకు కూడా రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఎంఐఎం నాయకులు వినతి పత్రం అందించారు.తమలో ఉన్న ఐదు కులాలను ఒకటిగానే పరిగణించాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వినతి పత్రం అందించారు.ఈ. డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్ కోటాతో తాము తీవ్రంగా నష్ట పోతున్నామని దీనిని రద్దు చేయాలని పలు బీసీ సంఘాలు కోరాయి.అనంతరం కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర రావు విలేకరులతో మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం ఈ కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు.ఇప్పటికే కమిషన్ 9 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి ప్రజలు, పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించిందన్నారు.బీసీలు ఏ విధంగా ఉన్నారు వారి రాజకీయ స్థితిగతులపై నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.బీసీల్లో కొందరికే రిజర్వేషన్లు అందుతున్నాయని.. బీసీలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలనికొన్ని సంఘాల వారు తమ దృష్టికి తీసుకొచ్చారని వివరించారు.జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరినట్లు తెలిపారు.ఇంటింటి సర్వే వివరాలు వచ్చిన తరువాత ప్రభుత్వానికి తుది నివేదిక అందిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.అంతకుముందు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద కమిషన్ చైర్మన్, సభ్యులకు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ ఉన్నారు.

# రాజ్యాంగ మార్పుకు బీజేపీ కుట్ర

### – ఎంపీ గడ్డం వంశీకృష్ణ



రామగిరి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి): గడిచిన పదేండ్లుగా రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విమర్శించారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా.. పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి వంశీ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిన పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగా గడిచిన 75 ఏండ్లుగా దేశం అభివృద్ధి వైపు సాగుతోందన్నారు. అయితే, న్యాయ పరమైన అంశాలను సాకుగా చూపి, రాజ్యాంగంలో మార్పులు తెచ్చేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఈ మార్పులతో దళితుల అభివృద్ధి, సమానత్వం కోసం అంబేద్కర్ ముందు చూపుతో పెట్టిన రిజర్వేషన్లను తొలగించాలని చూస్తోందని ఫైర్ అయ్యారు. అందువల్ల రాజ్యాంగం రూపంలో అంబేద్కర్ దేశ ప్రజలకు కల్పించిన హక్కులను పోరాడి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అందులో ఎంపీగా తన బాధ్యతను నిర్వహిస్తున్నారు. మోదీ. – అదానీ కలిసి దేశాన్ని ఎలా పాలిస్తున్నారో సామాన్యులకు తెలిపేలా నల్ల మాస్క్ లతో పార్లమెంట్ ఆవరణలో నిరసన తెలిపినట్టు వివరించారు.

# చొప్పదండిలో సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

చొప్పదండి, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సీఎం కప్ ఆటల పోటీలు చొప్పదండిలో శనివారం ప్రారంభమయ్యాయి. పట్టణ యువతీ యువకులకు జిల్లా పరిషత్ చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల ఆటస్థలంలో క్రీడలను మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటల పోటీల ద్వారా శారీరక దారుఢ్యము మానసిక ఉల్లాసము మాత్రమే కాకుండా యువతలో నాయకత్వ లక్షణాలు, సరియైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవటం సమిష్టి కృషి అలవాట్లు అలవాడతాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ , మున్సిపల్ కమిషనర్ కె. నాగరాజు , మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజి రెడ్డి, స్థానిక నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ , వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుమ్మర కులస్తుల జనాభా ప్రతిపాదికంగా రిజర్వేషన్ కల్పించాలి

### రాష్ట్ర కుమ్మర సంఘం అసోసియేట్ అధ్యక్షులు టీ. కే. శ్రీనివాస్

సుల్తానాబాద్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి )



కుమ్మర కులస్తులు జనాభా ప్రతిపాదికంగా రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటేడ్ కమిషన్ భూసాని వెంకటేశ్వరరావు ఐఏఎస్ రిటైర్డ్ బృందానికి శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం పక్షాన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టీ.కే. శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా టికె శ్రీనివాస్ మాట్లాడుతూ కుమ్మర కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని, బిసి కులములో అనేక కులాలు ఉన్నందున మా కుమ్మర కులానికి న్యాయం జరగటం లేదని తెలిపారు కుమ్మర కుల జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ కల్పించాలని, బీసీ బీ నుండి బీసీ ఏ గ్రూపులో కుమ్మరులను చేర్చాలని కోరడం జరిగింది. తెలియజేశారు అలాగే మట్టితో తయారయ్యే పరిశ్రమలన్నీ కుమ్మరులకే అనుమతులు లైసెన్సులు ఇవ్వాలని ప్రభుత్వ సబ్సిడీతో కుమ్మర కులస్తులను పరిశ్రమల కోసం ప్రోత్సహించాలని వినతి పత్రంలో తెలియజేశాం. రాష్ట్రంలో ఉన్న 3500 మంది కుమ్మర వృత్తిపై శిక్షణ పొంది ఉన్నారని వారికి అధునాతనమైన యంత్రాలను పూర్తిస్థాయి సబ్సిడీతో అందజేయాలని కోరడం జరిగింది. అలాగే రాజస్థాన్ గుజరాత్ రాష్ట్రం లాలో కుమ్మర వృత్తి ఆధునికరించినందున అలాంటి యంత్రాలను తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రవేశ పెట్టి కుమ్మర వృత్తి నైపుణ్యాన్ని పెంచేందుకు కుమ్మర వృత్తిదారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ బృందాన్ని కోరడం జరిగింది. తెలిపారు

# గంజాయి అలవాటుతో తీవ్ర మానసిక సమస్యలు

### ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు

చొప్పదండి, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి ):




గంజాయి సేవించడం వల్ల ఆరోగ్యం దెబ్బతిని మానసిక సమస్యలు ఉత్పన్నమవుతాయని జిల్లా ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస రావు అన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ, జిల్లా ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి సేవనంతో పాటు ఉంచుకోవడం కూడా నేరమని దీనికి తీవ్రమైన శిక్షలు ఉంటాయని అన్నారు. గంజాయి సేవించి డ్రైవ్ చేస్తూ ప్రమాదంలో ఎంతో మంది చనిపోయారని, వారి జీవితాలతో పాటు ఎదుటివారి జీవితాలు కూడా రిస్క్ లో ఉంటాయని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ మైనర్ బాలురు మద్యం సేవించడం నేరమని అన్నారు. చెడు అలవాట్లకు గురికాకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. జగిత్యాల లో మద్యం ,డ్రగ్స్ సేవించి అమ్మాయిలను లైంగిక వేధింపులకు గురిచేసి జైలు పాలైన ఉదాంతాన్ని ఆయన గుర్తు చేశారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో విశృంఖలంగా వ్యాపిస్తున్న డ్రగ్స్, గంజాయిని అరికట్టాలనే ఉద్దేశంతో ఎక్సైజ్ శాఖ తో కలిసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి పాటలు , నాటికలు ప్రదర్శించగా పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమా రెడ్డి, కమిషనర్ కే. నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ విజయలక్ష్మి సాంబయ్య, ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షురాలు సునీత రెడ్డి, కార్యదర్శులు మొగలోజి , సుమతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలోనే సుఖ ప్రసవం

### హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి

జమ్మికుంట, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి :



ఆసుపత్రుల్లో నే సుఖ ప్రసవం ఉంటుందని వావిలాల ప్రాథమిక ఆరోగ్య హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని పిట్టల వాడ అంగన్వాడీ కేంద్రంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి గర్భవతులకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే సుఖ ప్రసవం కావాలని అవగహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే సేవల గురించి పరీక్షల గురించి గర్భవతులకు క్లుప్తంగా వివరించారు. గర్భవతులు పోషకహారం తీసుకోవాలని, అదేవిధంగా ఐరన్ ఎక్కువగా లభించే ఆకుకూరలు, పండ్లు, బెల్లం పట్టిలు, గ్రుడ్లు, పాలు మొదలగునవి తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గర్భవతులకు , పాలిచ్చే తల్లులకు, తల్లి పాల ప్రాముఖ్యత గురించి, తల్లి పాలలో వుండే పోషకాల గురించి సవివరంగా వివరించారు. 6 నెలల వరకు కేవలం తల్లి పాలే ఇవ్వాలన్నారు. ఆ తర్వాత తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం పిల్లలకు ఇవ్వాలన్నారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకి రోగనిరోధక శక్తి పెరుగుతుంది, జబ్బులకు గురికాకుండా ఉంటారని, నీళ్ల విరోచనాలు, న్యూమోనియా వంటి జబ్బులు రాకుండా రక్షింపబడుతారన్నారు. తల్లి, బిడ్డకి పాలు ఇవ్వడం వల్ల, తల్లికి బిడ్డకి ప్రేమ, ఆప్యాయత, అనురాం, అనుబంధం పెరుగుతాయి. అదేవిధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్, గర్భషాయ క్యాన్సర్ వంటివి రావు అన్నారు. బిడ్డకి బిడ్డకి ఎడం ఉండడం కొరకు మరియు తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా తల్లి పాలు ఇవ్వాలన్నారు. గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమాన్ని పిల్లలు అన్నప్రాసన కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆరోగ్య మహిళా కార్యకర్తలు సాజిదా పర్వీన్, రాధా, అంగన్వాడీ టీచర్ కవిత, ఆశాకార్యకర్త సుజాత, ఆయా తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్, డిహెచ్ఈడబ్ల్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు




కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07, (ప్రజాజ్యోతి )

శనివారం కరీంనగర్ జిల్లాలోని గంజ్ హై స్కూల్ నందు బాల్య వివాహాలపై ఐసిడిఎస్, డిహెచ్ ఈడబ్ల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ. బాలికల ఉన్నత చదివే ముఖ్యంగా ముందుకు సాగి ఉన్నత చదువులు చదివి ఉద్యోగంలో స్థిరపడి గుర్తింపు పొందాలని సూచించారు. మిషన్ కోఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ. 18 ఏళ్ల పైబడిన తర్వాత వివాహం చేసుకునే హక్కు కల్పించిందని ప్రతి బాలిక ఉన్నత చదివే లక్ష్యంగా సాగాలన్నారు గ్రామాల్లో బాల్య వివాహాలు పై సమాచారం అందిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ అంగన్వాడీ టీచర్లు వనజ, పద్మావతి, యం పద్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లిని కాంగ్రెస్ ప్రచార ప్రతిమెల మార్చడం సరికాదు

### – జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్

హుజురాబాద్, డిసెంబర్ 7, ప్రజా జ్యోతి :



దశాబ్దాల కాలంగా అన్ని రకాలుగా ఎంతో అణచివేతకు గురై అలుపెరుగని పోరాటలతో ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ లో సబ్బండ మేధావులు, సకల కళాకారులు, రాజకీయ ఉద్దండులు కెసిఆర్ నాయకత్వం లో సమాలోచన చేసి సృష్టించుకొన్న తెలంగాణా తల్లి నిండు రూపాన్ని మార్చి రేవంత్ రెడ్డి సర్కార్ తమ కాంగ్రెస్ పార్టీ ప్రచార ప్రతిమలాగ మార్చడం హేయమైన చర్య అని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం పై పునరలోచించి గతంలో ఉన్న తెలంగాణ తల్లి రూపాన్నే కొనసాగించేవిదంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ అస్తిత్వం ఉట్టిపడేలా యావత్ దేశం గర్వపడేలా కె సి ఆర్ నాయకత్వం లో సృష్టించుకున్న తెలంగాణ తల్లి రూపం యావత్ తెలంగాణ ప్రజల ప్రతి గుండెలో నిక్షిప్తమై ఉందని ఆ రూపాన్ని చేరిపేస్తే రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ఉగ్రరూపం చూడవలసి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ అంటేనే ఉద్యమాల చరిత్ర పిడికిళ్ళు బిగించి నిజాం రాజరికాన్ని, రజాకార్లను, స్వార్ధ భూస్వాములను ఎదిరించిన చాకలి ఐలమ్మను భూమి కోసం భుక్తి కో సం పొరుసల్పిన కొమురం భీం ను కన్న వీరగడ్డ అని అన్నారు. అభయ హస్తం లాగా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తును చూపుతున్న కొత్త తెలంగాణ తల్లిని తెలంగా ణ గడ్డ ప్రజల మనసు స్వాగతించదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం పై తెలంగాణ లోని మేధావులు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు.

# కమాన్ పూర్ లో ఆటోల బంద్ విజయవంతం..!

రామగిరి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి ):

ఆటో డ్రైవర్లు తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని చేపట్టిన బంధు కమాన్ పూర్ మండలంలో విజయవంతమైంది. మండలంలోని అన్ని గ్రామాలకు ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ .. ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఆటో డ్రైవర్ల జీవన ప్రయాణంపై తీవ్ర ప్రభావాన్ని చూపిందన్నారు. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్ల కుటుంబాలు పోషణ భారమై ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల ఆటో యూనియన్ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ జాబితా విడుదల




**రామగిరి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి ):**

ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితాను ఎంపీడీఓ బ్రి. శైలజారాణి శనివారం విడుదల చేశారు. పంచాయతీ, మండల పరిషత్, మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట ముసాయిదా జాబితాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.మండలంలోని 17గ్రామపంచాయతీలకుగాను 170వార్డులతో, 18,990 పురుషులు, 18970 మహిళలు, ఇతరులు 01 చొప్పున మండల పరిధిలో 37,961 ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. జాబితాపై అభ్యంతరాలను ఉన్నట్లయితే అధికారులకు తెలియజేయాలని సూచించారు.

# మానసిక పాఠశాలకు ఆర్థిక సహాయం అందజేత



**జమ్మికుంట,డిసెంబర్07,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన రామిడి సంజీవరెడ్డి సంధ్య ఏకైక కుమారుడు రామిడి రమణారెడ్డి 17 సంవత్సరాల పుట్టినరోజు సందర్భంగా 20వేల రూపాయలను ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చిరాములకు శనివారము అందజేశారు. స్థానిక సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల సమక్షంలో కేకు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు .వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలందరికీ భోజనం ఏర్పాటు చేశారు. గతంలో కూడా ఆశ్రమాన్ని సందర్శించి ఎన్నో రకాల సహాయ సహకారాలు అందించారు .ఇంకా ముందు ముందు కూడా దివ్యాంగ పిల్లలందరికీ తప్పనిసరిగా నా సహకారం అందిస్తానని రామిడి సంజీవ్ తెలిపారు..ఈ సందర్భంగా రామిడి సంజీవ్ వారి కుటుంబ సభ్యులందరికీ పేరెంట్స్ కమిటీ తరఫున పాఠశాల ప్రిన్సిపాల్ సూత్రపు బుచ్చిరాములు కృతజ్ఞతలు తెలిపారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తుల ప్రత్యేక పూజలు..

★ వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు..



**చిగురుమామిడి డిసెంబర్ 07(ప్రజాజ్యోతి )**

కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా వెలుగొందుతున్నటువంటి శ్రీ స్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో మార్గశిర మాస శుక్లపక్ష షష్టి తిథి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి జన్మదినం కావడంతో ఆలయంలో గల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు పంచామృత సహిత అభిషేక పూజా కార్యక్రమాలు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హోమ పూజా కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా శ్రీశ్రీశ్రీ పూజ్య గురూజీ హూమేష్ స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించ బడినది.ఇట్టి పూజా కార్యక్రమానికి భక్తులు కరీంనగర్, సిద్దిపేట్ ,హైదరాబాద్, సిరిసిల్ల,వేములవాడ, మంచిర్యాల,మెట్ పల్లి, వరంగల్, హుజూరాబాద్,జమ్మికుంట,హుస్నాబాద్,ఎల్కతుర్తి,కోహెడ, సైదాపూర్,బెజ్జంకి,భీమదేవరపల్లి,మానకొండూరు,అక్కన్నపేట వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వార్ల కు పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ధర్మకర్తల, భక్తులు ఏర్పాట్లు చేశారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని పోలీస్టేషన్ లో ఫిర్యాదు



**జమ్మికుంట,డిసెంబర్07, ప్రజాజ్యోతి:**

వెలను సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలంతో దూషించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక స్టేషన్ లో శనివారం వెలమ సామాజికనాయకులు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడారు వెలను సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలంతో దూషిస్తూ, వెలమ కులస్తుల అంతు చూస్తామని బెదిరించడంజరిగిందన్నారు. ఇట్టి విషయంలో ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఈవిధంగా ప్రవర్తించడం ఎంత మాత్రము సమంజనము కాద ని, ఆయన వాడిన భాష వల్ల వెలమ సామాజిక వర్గానికి చెందిన మా అందరి మనోభావాలు దెబ్బతినడం జరిగిందన్నారు. అహంకారపూరితంగా ఒక సామాజిక వర్గంపై ఈ విధమైన దూషణలు , బెదిరింపులు చేయడం ఏమాత్రము ఉపేక్షించదగినది కాద న్నారు. ఈ వ్యాఖ్యలను జమ్మికుంట వెలమ సంఘం నిర్వందంగా ఖండిస్తున్నామన్నారు. వీర్లపల్లి శంకర్ చేసిన బాధ్యతా రాహిత్యమైన ఈ వ్యాఖ్యలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, నాయకులు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, పోల్నేని సత్యనారాయణ రావు, ప్రభాకర్ రావు,తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ, రైతుల సమస్యలపై కోరుట్ల ఎమ్మెల్యేకి వినతి

**– షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి**

**– భారతీయ కిసాన్ సంఘ మండల అధ్యక్షుడు కల్లెం మహిపాల్ రెడ్డి**



**మల్లాపూర్ డిసెంబర్ 07,ప్రజాజ్యోతి:**

ప్రభుత్వం ప్రకటించిన హామీల ప్రకారం వ్యవసాయ రుణమాఫీ రైతాంగానికి సౌలభ్యకరమౌతుందని ఆశించిన అనేకమంది రైతులకు నిరాశ మిగిలిందని భారతీయ కిసాన్ సంఘ మల్లాపూర్ మండల అధ్యక్షుడు కల్లెం మహిపాల్ రెడ్డి అన్నారు.ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీకి వచ్చిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి రైతుల సమస్యలపై రైతు రుణమాఫీ, రైతు భరోసా, పలు సమస్యల పేర్కొన్న వినతి పత్రాన్ని అందజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా కల్లెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల వరకైనా రుణమాఫీ సమగ్రంగా జరగలేదని,కుటుంబం,రేషన్ కార్డు,నిబంధనలను సడలించి రైతులందరికీ రుణమాఫీ జరిగినట్లు చేసిన ప్రకటనలో నిజం లేదని తెలిపారు.సన్న చిన్నకారు రైతులు ఎంతోమంది రుణమాఫీకై ఎదురు చూస్తున్నారని, రైతులు అధిక వడ్డీ కట్టవలసిన పరిస్థితి ఉందని వెంటనే ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఇచ్చిన వినతిలో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాషారపు భూమారెడ్డి, మండల అధ్యక్షులు కల్లెం మహిపాల్ రెడ్డి, మండల రెవెన్యూ ప్రముఖ చిట్యాల లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచంపల్లి చిన్న రమేష్ రెడ్డి, కిసాన్ సంఘం కార్యవర్గ సభ్యులు చిన్న మల్లారెడ్డి,ఏజీవి గంగారెడ్డి, సంగేపు అనిల్ రెడ్డి, నల్ల జగన్ రెడ్డి, పోచంపల్లి లక్ష్మారెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆటో యూనియన్ సంఘాల నిరసన

**రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలి**

**ఆటో డ్రైవర్స్ కి ఇచ్చిన ఎన్నికల హామీ ఎక్కడ..?**

**అటో డ్రైవర్స్ కి 12వేల రూపాయలు మంజూరు చేయాలి**




**జమ్మికుంట, డిసెంబర్07,ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త ఆటోల బంద్ పిలుపు లో భాగంగా శనివారం జమ్మికుంటపట్టణంలోని స్థానిక బస్టాండ్ ఏరియా, కొత్తపల్లి మడిపల్లి చౌరస్తా వద్ద ఆటోల బంద్ కి మద్దతుగా నిరసనలు వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని, ఈ పథకం ప్రవేశ పెట్టి శనివారం కి సంవత్సరం పూర్తి చేసుకుందని దీని వలన 4లక్షల ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఇట్టి పథకాన్ని రద్దు చేసి ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలను బందు చేసి తెలంగాణ ప్రభుత్వానికి తమ నిరసనలు వ్యక్తం చేశాం అన్నారు...దీనితో పాటు ఇన్సూరెన్స్ ఫిట్నెస్ పెండింగ్ చాలాన్లు రద్దుచేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 12,000రూపాయల ఆర్థిక సాయం తక్షణమే మంజూరు చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసన సెగ పెరుగుతుందని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ మారపల్లి శ్రీనివాస్, హుజురాబాద్ నుండి జమ్మికుంట రూటు టౌన్ ప్రెసిడెంట్ గుడ్ల కిట్టయ్య, కొత్తపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మంథిని శ్రీహరి, వైస్ ప్రెసిడెంట్ ధరుగుల కుమార్, క్యాషియర్ నేరెళ్ల రంజిత్, డ్రైవర్స్ ఎండి హబీబ్ ,కే.శ్రీనాథ్, బిమల్లేష్,ఎం సుక్కయ్య, కే.ప్రవీణ్, తదితరులు డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సెయింట్ జార్జ్-సీబీఎస్ఈలో కూరగాయల మార్కెట్






**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 07,,ప్రజాజ్యోతి,**

రేకుర్తి కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్(సీబీఎస్ఈ) లో శనివారం విద్యార్థులకు ఫలాలు,కూరగాయల యొక్క ప్రాముఖ్యతను తెలపడానికి మార్కెట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి విభిన్నమైన జీవనశైలికి కావలసినటువంటి కార్యకలాపాలు చాలా అవసరమని ఇందులో భాగంగా ఈరోజు విద్యార్థులకు ఫలాలు,కూరగాయల మార్కెట్ గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు, విద్యార్థులు వివిధ రకాలైన ఫలాలు కూరగాయలు తీసుకొచ్చి వాటిని విక్రయించే విధంగా వేషధారణలతో కూరగాయల మార్కెట్ నిర్వహించడం వల్ల విద్యార్థులకు జీవనశైలిలో ముఖ్యమైన భాగమైన మార్కెట్ తాజా, పోషక పదార్థాలతో నిండిన పండ్లు, కూరగాయల గురించి తెలుసుకున్నారన్నారు,ఇంచార్జ్ సంగీత మాట్లాడుతూ ఈ కూరగాయలను శ్రీ శివ సాయి వృద్ధుల సేవా కేంద్రంలో విద్యార్థుల ద్వారా అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రణవ్

**ఎంజెపి పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు.**

**విద్యార్థుల్లో ధైర్యాన్ని,భరోసా నింపడానికే ఈ సందర్శన..**

**నేరుగా పిల్లలతో మధ్యాహ్న భోజనం.**

**సౌకర్యాల విషయంలో పిల్లలకు ఏలాంటి ఇబ్బందులు ఉండొద్దు.**



**జమ్మికుంట, డిసెంబర్ 07,ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో అన్నిరకాల సౌకర్యాలు చేపడుతున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక, సైదాపూర్ మండలాల పరిధిలోగల ఎంజెపి బాలుర పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వసతులపై ఆరాతీసి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.గతానికంటే భిన్నంగా విద్యార్థుల డైట్ విషయంలో అనేక రకాల చర్యలు తీసుకుంటున్నా మని, మధ్యాహ్న భోజన విషయంలో ఇంటిని మరిపించేలా మంచి పౌష్టికాహారాన్ని అందజేసేలా కృషి చేస్తున్నామని,పదేళ్లుగా పెరగనటువంటి డైట్,కాస్మోటిక్ చార్జులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 40 శాతం పెంచామని ఇది పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై అవస్థవాలు మాట్లాడేముందు వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వారు కూడా పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేసిన తర్వాత సౌకర్యాలపై ఆరాతీయాలని సూచించారు. ఈ విషయంలో సంబంధిత అధికారులతో ఇప్పటికే పలుమార్లు మాట్లాడామని నాణ్యత విషయంలో ఎక్కడ తగ్గకూడదని ఇప్పటికే పలు సూచనలు చేసినట్టు తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉండి కాంట్రాక్టర్ల సంబంధాలతో ప్రభుత్వం పై బురద చల్లె ప్రయ త్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.పాఠశాలలను సందర్శించినప్పుడు పిల్లలు,వారి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారని ఇది బీఆర్ఎస్ నాయకులు గమనించాలని కోరారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేణును సన్మానించిన నాయకులు

**చిగురుమామిడి డిసెంబర్ 07:(ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన బోయిని వేణుగోపాల్ ను లంబాడిపల్లి కాంగ్రెస్ నాయకులు శనివారం శాలువా కప్పి చిగురుమామిడిలో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషి చేసిన బోయిని వేణుగోపాలను యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్నుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాటం సంపత్ రెడ్డి,కాటం సంజీవరెడ్డి,నందికొండ మల్లారెడ్డి,బాబు మియా,దశరథ రెడ్డి,చంద బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి

**–ఎస్సై సందీప్**



**కొడిమ్యాల,డిసెంబర్ 07,(ప్రజాజ్యోతి):**

గ్రామానికి చెందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని స్థానిక ఎస్సై సందీప్ అన్నారు.సీఎంకప్ –2024 గ్రామస్థాయి క్రీడాపోటీలను మండలకేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో ఎస్సై సందీప్,ఎంఈఓ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ విధానాన్ని రూపొందించడం వల్ల క్రీడాకారులకు రాబోయే రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని,అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు ప్రభుత్వం వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం,క్రీడల కన్వీనర్ విజయేంద్ర,క్రీడల నిర్వాహకులు,పిడి బూట్ల రాజమల్లయ్య,సీనియర్ క్రీడాకారులు కృష్ణంరాజు,పోచమల్లు,పిడి అనుప్ రెడ్డి,ఉపాధ్యాయులు మన్మధరెడ్డి,తిరుపతిరెడ్డి,అంజయ్య,క్రీడాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి;**

జగిత్యాల పట్టణంలోని సుబ్రమణ్య స్వామి ఆలయంలో శనివారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఇంకా వారి వెంట స్థానిక నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమాటల శ్రీనివాస్, సామల శేఖర్, ముల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఆసియా వలస సంఘాల ఐక్యవేదిక

**డైరెక్టర్ గా మంద భీంరెడ్డి ఎన్నిక**

**27 దేశాలలో 200 సంఘాలతో నెట్వర్క్ కలిగిన ఎంఎఫ్ఏ**

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 07 ప్రజా జ్యోతి:**

గత ముప్పయి ఏళ్లుగా అంతర్జాతీయ వలస కార్మికుల హక్కుల కోసం పనిచేస్తున్న మైగ్రంట్ ఫోరం ఇన్ ఏసియా (ఎంఎఫ్ఏ) అనే ప్రముఖ సంస్థకు బోర్డు అఫ్ డైరెక్టర్ గా తెలంగాణకు చెందిన ప్రముఖ వలస కార్మిక నేత మంద భీంరెడ్డి ఎన్నికయ్యారు. థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్ లో శనివారం సాయంత్రం జరిగిన ఎంఎఫ్ఏ సర్వ ప్రతినిధి సభలో ఈ ఎన్నికలు జరిగాయి. ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అనే సంస్థకు భీంరెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు. తూర్పు ఆసియా, ఆగ్నేయ ఆసియా, దక్షిణ ఆసియా నియోజకవర్గాల నుంచి ఇద్దరు చొప్పున ఆరుగురు డైరెక్టర్ లు ఎన్నికయ్యారు. త్వరలో వీరి నుంచి ఒకరిని చైర్మన్ గా ఎన్నుకుంటారు. ఈ కమిటీ కాల పరిమితి రెండు సంవత్సరాలు. ఆసియా – పసిఫిక్ లోని 27 దేశాలలో 200 పైచిలుకు సంస్థలకు ఎంఎఫ్ఏ ప్రాతినిధ్యం వహిస్తోంది. మైగ్రెంట్ ఫోరం ఇన్ ఆసియా అనేది...వలస కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు సామాజిక న్యాయం కోసం... అట్టడుగు గ్రామ స్థాయిలో పనిచేసే (గ్రాస్ రూట్స్) సంస్థలు, కార్మిక సంఘాలు, విశ్వాస ఆధారిత సమూహాలు (ఫేత్ బేస్డ్ ఆర్గనైజేషన్స్), వ్యక్తిగత హోదాలో పని చేసే న్యాయవాదుల నెట్వర్క్ తో పని చేస్తుంది. 1994 నుండి ఎంఎఫ్ఏ ఆసియాలో బలీయమైన వలసదారుల హక్కుల నెట్ వర్క్ గా అభివృద్ధి చెందింది.




## రోడ్డుపైన పడిపోయిన ఆరు 500 రూపాయల కట్టల నోట్లు

**–సిఐ కి అప్పజెప్పిన మసాలా దుకాణం యజమాని**

**–సంబంధిత ఆధారాలతో వచ్చి డబ్బులు తీసుకెళ్లండి**

**–మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి**




**మెట్ పల్లి, డిసెంబర్ 7 ప్రజా జ్యోతి:**

మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ నుండి చావడికి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఆనుకొని మారుతి మసాలా దుకాణం ముందు రోడ్డుపై సుమారు ఆరు 500 రూపాయల నోట్ల కట్టలు పడిపోయాయి. దీనిని గమనించిన దుకాణ యజమాని సామ మారుతి, కంభంపాటి కిరణ్ కుమార్ నోట్ల కట్టలను తీసుకువెళ్లి మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డికి అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డుపైన రూపాయి పడిపోతే తీసుకుని జేబులో వేసుకుని రోజుల్లో ఇంత డబ్బును పోలీసులకు అప్పజెప్పిన సామ మారుతిని అభినందించారు. అలాగే సరైన ఆధారాలతో డబ్బులు పోగొట్టుకున్న వారు వచ్చి డబ్బులు తీసుకువెళ్లగలరని సీఐ కోరారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు రూ.33 కోట్ల లాభాల వాటా

**– ఈనెల 12న కార్మికుల ఖాతాల్లో జమా – సీ &ఎండీ బలరామ్ వెల్లడి**

**రామగిరి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):**

సింగరేణి సంస్థలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1, 2024 నుంచి సెప్టెంబరు 30, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన అధికారులు, కార్మికులకు సంబంధించిన లాభాల వాటా సొమ్మును విడుదల చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు సంస్థ సీ&ఎండీ నునావత్ .బలరామ్ తెలిపారు. ఈనెల 12వ తేదీన వారి ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిటైర్ అయిన 2035 మంది కార్మికులకు లాభాల వాటా కింద మొత్తం 33 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 12న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆర్థిక , సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన జగిత్యాల టీఎన్జీవోలు



**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 07 ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యవర్గం జిల్లా కలెక్టర్ శ్రీ బి.సత్య ప్రసాద్ గారిని పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగులందరూ కష్టపడి పని చేసి జిల్లాను ముందు వరుసలో ఉంచాలని అన్నారు. తదుపరి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి బిఎస్ లత గారికి మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. వారిని కలిసిన వారిలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం.డి.వకీల్, నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, సహాధ్యక్షులు మహమూద్,టిఎన్జిఒ నాయకులు సాహెద్ బాబు, రవిందర్, రాజేశం, సుగుణాకర్,మధుకర్, శ్రీనివాస్ స్వామి, హరిప్రసాద్, కుమారస్వామి, సంపత్, మహేష్, మమత, శ్రావణి, ఇంద్రజ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మైన్స్ అండ్ జియోలాజి అసిస్టెంట్ డైరెక్టర్ సస్పెన్షన్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07, ప్రజాజ్యోతి**

మైన్స్ అండ్ జియోలాజి ఉన్నత అధికారులు కరీంనగర్ జిల్లా మైన్స్ అండ్ జియోలాజి కి సంబంధించిన అధికారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కరీంనగర్ అసిస్టెంట్ డైరక్టర్ రామాణ చారీనీసస్పెండ్ చేస్తూ మైన్స్ అండ్ జియోలాజి ఉన్నతాధికారులు ఉత్తర్వులిచ్చారు.కరీంనగర్ గ్రానైట్ క్వారీలకు సంబంధించిన అవుకతవుకలవ్యవహారంలో నే అధికారినిచేసిన ట్టుగా తెలుస్తోంది.2013 సంవత్సరంలో జరిగిన అక్రమాలకు సంబంధించిన వ్యవహారంలో సస్పెండ్చేశారని తెలుస్తోంది.ఇంకా పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్



**జగిత్యాల అర్బన్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జీవన్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిశారుఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గారిని ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ చెట్టే భార్గవ్ మరియు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు స్వామి రెడ్డి యూత్ నాయకులు కాంగ్రెస్ నాయకులు రాధకిషన్ గారు తదితర నాయకులు సన్మానించారు.

## ఘనంగా సుబ్రమణ్య స్వామి షష్టి వేడుకలు



**జగిత్యాల టౌన్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి, జన్మదిన సందర్భగా సుబ్రహ్మణ్య స్వామి తొమ్మిదవ వార్షికోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ . ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు ఈ కార్యక్రమంలో కమటాల శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశం గౌడ్



**జగిత్యాల టౌన్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి:**

మాజీ మంత్రి తెలంగాణ స్టేట్ ఫస్ట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ జి రాజేశం గౌడ్ అన్న కీ గుడిసెల లక్ష్మణ్ గౌడ్ మనవరాలు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు వధువు తల్లిదండ్రులు కుంట మల్లేశం గౌడ్ మమత మరియు వరుని తల్లిదండ్రులు పంజాల నడిపి అంజయ్య గౌడ్ శోభ గార్లకు శుభాకాంక్షలు తెలియజేశారు వీరి వెంట భీమారం మాజీ సర్పంచ్ మరియు వెంట నాయకులు తదితరులు ఉన్నారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి:**



జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు నిరుపేదలు వైద్య చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతూ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి స్థానిక నాయకులు సమస్యను తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సిఎం సహాయ నిధి ద్వారా ఎల్ ఓ సి మంజూరు కాగా జగిత్యాల పట్టణ 29 వార్డు కి చెందిన కే సునీల్ కు మంజూరైన 2లక్షల 50 వేలు ఎల్ ఓ సి,అయోధ్య గ్రామానికి చెందిన బి సరోజన 1 లక్ష పది ఎల్చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. తక్షణమే స్పందించి ఎల్ 9 ఐ డి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకి లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,కౌన్సిలర్ లు కుసరి అనిల్, పంబాల రాంకుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరణ

**కొడిమ్యాల, డిసెంబర్ 07,(ప్రజాజ్యోతి):**



కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా కె.వేణు శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ను అధ్యాపకులు, విద్యార్థులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జైపాల్ రెడ్డి,ప్రమోద్ కుమార్,బాలకృష్ణారెడ్డి,జయశీల,అనిల్ కుమార్,నర్సయ్య,భాస్కర్,ప్రవీణ్, దీక్షిత,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 07 ప్రజా జ్యోతి:**




జగిత్యాల జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ నెల 11న బుధవారం జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. జిల్లాలోని యువత ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని పొందాలని సూచిస్తున్నారు. దాదాపు 50 కంపెనీల వరకు ప్రతినిధులు పాల్గొనే ఈ ఉద్యోగం జాబ్ మేళాలో సుమారు 2000 వరకు ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు వెల్లడిస్తున్నారు. ఫ్రెషర్స్ తోపాటు ఎక్స్పీరియన్స్ అభ్యర్థులు కూడా పాల్గొనవచ్చని జిల్లా పోలీసులు చెబుతున్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అతికిస్తున్న పోస్టర్లలో క్యూఆర్ కోడ్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని కూడా చెబుతున్నారు. బుధవారం జిల్లా హెడ్ క్వార్టర్స్ లో జరిగే ఈ మేళాలో అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొని ఉద్యోగాలు పొందాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఇది వరకు విడుదల చేసింది విదితమే.

# ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

కార్యదర్శులు ఎంపీడీవోలు ,ఎంపీలు ,ఎమ్మార్వోల సమన్వయంతో చేసుకుంటూ రేపటినుండి ఇందిరమ్మ ఇల్లు సర్వే ప్రారంభించాలని తెలిపారు. మన జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తులు దాదాపు 2,02,000 రెండు లక్షల ఇరవై వేలు మంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు.కావున మొదటి ఫేసులో స్థలం ఉన్నవారికి పక్కాగా డాక్యుమెంట్తో ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రతి నియోజకవర్గానికి 3500, ఇండ్లు మొదటి పేజీలో ఇవ్వడం జరుగుతుందని అలాగే ప్రతి ఒక్క గృహాముకు 5,00,000, ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుంది తెలిపారు. కావున లబ్ధిదారులను పక్కాగా గుర్తించాలని గ్రామ స్థాయిలో ఇల్లు లేని వారిని గుర్తించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ యాప్ ద్వారా వారి వివరాలను నమోదు చేయాలని. వార్డ్ వైస్ లేదా డేటా ప్రకారం సర్వే చేయాలని లబ్ధిదారుల దగ్గర నుండి ఖచ్చితమైన డాక్యుమెంట్ ఉండాలని. వాటిని పరిశీలించి ఫ్లాట్ గాని ల్యాండ్ ఉంటే డాక్యుమెంట్ లేదంటే అగ్రికల్చర్ ల్యాండ్ ఉంటే పట్టాదారు పాసుబుక్ లేదా అసైన్ లైన్ ఉంటే కచ్చితంగా డాక్యుమెంట్ వెరిఫికేషన్ చేయాలని తెలిపారు. జిల్లాలో అలాగే చాలామందికి ల్యాండ్ లేకపోయినా వారికి కూడా రెండో విడతలు ఇల్లు ప్రభుత్వ స్థలాల ద్వారా వారికి పక్కాగా మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. కావున లబ్ధిదారులను గుర్తించే విషయంలో కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని తప్పులు లేకుండా వారు సూచించిన స్థలాన్ని పరిశీలించి ఫోటో తీసి యాప్ లో నమోదు చేయాల్సి ఉంటుందని .ప్రభుత్వ ఆదేశానుసారంగా సెక్రెటరీలందరూ సహకరించి జిల్లాలో డిసెంబరు 28 వరకు పూర్తిస్థాయిలో సర్వేని చేసి లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, డి ఇఇ , రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



